# స్వర్ణముఖినదికి జలకళ

శ్రీకాళహస్తి, నవంబర్ 9 ప్రభాతవార్త



కార్తీక మాసంలో పవిత్ర స్వర్ణముఖినది నటి ప్రవాహంతో పరవళ్ళు తొక్కుతోంది. ప్రతి ఏడాది కార్తీకమాసంలో స్వర్ణముఖి నదీహార తులు ఇవ్వడం ఆనవాయితీ. ఈనేపథ్యంలో గత మూడు రోజుల నుంచి గడచిన ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా స్వర్ణముఖినదిలో నీరు ప్రవహిస్తోంది. దీంతో భక్తులు, స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక పలువురు బ్రిడ్జిపై నుంచి సెల్ఫీలు తీసుకుంటున్నారు. కాగా ఈఏడాది స్వర్ణముఖి హారతులు ఎప్పుడు చేస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఏది ఏమైనా నదిలో నీటి ప్రవాహం చూసి భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త



ఏడుకొండలస్వామికి

# తొమ్మిది టన్నుల పుష్పార్చన

## -పురుషోత్తమునికి పవిత్ర పుష్పయాగం





తిరుమల, నవంబర్9ప్రభాతవార్తప్రతినిధి:

కార్తీకమాసంలో శ్రీవారి జన్మనక్షత్రమైన శ్రవణానక్షత్రంరోజు శనివారం శ్రీవేంకటేశ్వరస్వామికి పవిత్రమైన పుష్పయాగమహోత్సవం జరిపించారు. తొమ్మిదిటన్నుల సువాసనలు వెదజల్లే 17రకాల పుష్పాలు, 6రకాల పత్రాలతో శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి పుష్పార్చన చేశారు. రంగురంగుల పుష్పాలు, పత్రాల మధ్య స్వామిఅమ్మవార్లు వైబవం మరింత ఇనుమడింపజేసింది. ఉత్సవమూర్తుల నిలువెత్తు వరకు ఉండేలా పుష్ప నివేదన చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, టిటిడి సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.అంతకుముందు పుష్పాలను పవిత్రమైన బుట్టల్లో చేతబట్టుకుని టిటిడి ఆలయ అధికారులు, అర్చకులు, మహిళా భక్తులు, శ్రీవారిసేవకులు శ్రీవారిసేవాసదన్ ఉద్యానవనం నుండి ఆలయానికి ఊరేగింపుగా తీసుకు వచ్చారు. స్వామిఅమ్మవార్లకు స్నపన తిరుమంజనం చేపట్టారు.

## తిరుపతి, చిత్తూరు జిల్లాలో

# మలివిడతలోనూ సీనియర్లకు మొండిచేయే!?

### -కొందరికే పదవులిచ్చి సర్దుబాటు -చుడా ఛైర్మన్‌గా కఠారి హేమలత

### రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్‌గా సిఆర్ రాజన్

ప్రభాతవార్త-తిరుపతి/కుప్పం,చిత్తూరు:

రాష్ట్రంలోని ఎన్‌డిఎ కూటమిప్రభుత్వం, సిఎం చంద్రబాబునాయుడు శనివారం ప్రకటించిన మలివిడత నామినేటెడ్ పదవుల పందేరంలో సొంత జిల్లా తిరుపతి,చిత్తూరులో సీనియర్‌నేతలకు, పార్టీకోసం కష్టపడిన వారికి మొండిచేయిచూపారని ఆగ్రహం వెలిబుస్తున్నారు. కష్టపడిన నాయకులకు పదవులు రాక నిరాశనిస్పృహలకు లోనవుతున్నారు.కనీసం పార్టీలో సరైన ఓటుబ్యాంకు లేని నేతలకు గుర్తింపునిస్తున్న అధినేత చంద్రబాబు దశాబ్దాలుగా పార్టీని ప్రాణంగా చూసుకుంటూ,కష్టకాలంలోనూ ప్రజలకు చేరువ అయిన నేతలను పూర్తిగా పక్కనపెట్టేశారనే ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే నామినేటెడ్ పదవుల్లో ఉభయజిల్లాల్లో కొందరు అసలు నేతలను కాదని కొసరునేతలకు పదవులు ఇచ్చిన టిడిపి అధిష్టానం మలివిడతలోనూ కొందరికే పరిమితం చేయడం పై భిన్న వాదనలు వ్యక్తం చేస్తున్నారు. తిరుపతి,చిత్తూరుజిల్లాలో పార్టీకోసం పనిచేస్తున్న నేతలు ,సీనియర్లను కనీసం మాటవరుసకైనా పలకరింపుతో అభిప్రాయ సేకరణ చేయకనే ఏకపక్షంగా ఈ పదవులు కట్టబెట్టడంపై టిడిపిలో సీనియర్లు కస్సుమంటున్నారు. తాజా మలివిడత పదవుల పందేరంలో తిరుపతికి చెందిన నరసింహయాదవ్‌కు యాదవ సంక్షేమసంఘం అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని కట్టబెట్టారు. గతంలో ఈయన తుడ ఛైర్మన్‌గా పనిచేసినా పార్టీ నేతలకు ,కార్యకర్తలకు అండగా లేరనే విమర్శలు, ఆరోపణలు లేకపోలేదు. ఇక పార్టీలో కొత్తగా చేరిన వారికి పదవులు కట్టబెట్టడం ఏంతవరకు మంచిదని విమర్శలు బలంగా ఉన్నాయి. రాష్ట్రవన్యకులక్షత్రియ సహకార ఆర్థిక కార్పోరేషన్ ఛైర్మన్‌గా తిరుచానూరుకు చెందిన ,చిత్తూరు పార్లమెంట్ టిడిపి ఇన్‌ఛార్జి సిఆర్ రాజన్‌కు , నాయీబ్రాహ్మణ సంక్షేమసంఘం అభివృద్ధికార్పొరేషన్ ఛైర్మన్‌గా సదాశివంను,



బయోడైవర్సిటీ ఛైర్మన్‌పదవిని ఎన్.విజయ కుమార్‌కు కట్టబెట్టారు. చుడ ఛైర్మన్‌గా చిత్తూరుకు చెందిన కఠారి హేమలతకు పదవి వరించింది. ఇంకా కొందరు టిడిపిలో ఉభయ జిల్లాల్లో సీనియర్ల పనితీరు, ఓటుబ్యాంకును కూడా పార్టీ అధిష్టానం పరిగణనలోనికి తీసుకోలేకపోవడంపై పెదవివిరుస్తున్నారు. ఇదే ధోరణి కొనసాగితే కొందరు నేతలు పార్టీని వీడే ప్రమాదం లేకపోలేదని సీనియర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాగా తుడ ఛైర్మన్ పదవిని మళ్ళీ పెండింగ్‌లో పెట్టారు. గంగమ్మఆలయ పాలకమండలి ఏర్పాటుకాలేదు. కాణిపాకం, శ్రీకాళహస్తి ఆలయాల పాలకమండళ్ళు నియా

## ఏనుగుల జాడ పసిగట్టడంలో అప్రమత్తంగా ఉండాలి

### అనంతపురం సిసిఎఫ్ యశోదబాయి

### కర్ణాటకలో శిక్షణ పొందే ట్రాకర్లకు శిక్షణ తరగతులు!!

కుప్పం, నవంబర్ 9 ప్రభాతవార్త




**కర్ణాటకలో శిక్షణ ఎంపికైన ట్రాకర్లతో సిసిఎఫ్, డిఎఫ్ఒలు**

ఏనుగుల రాకపోకలను గుర్తించి వాటిని పసిగట్టడంలో ట్రాకర్లు అప్రమత్తంగా ఉండాలని అనంత పురం జోన్ సిసిఎఫ్ యశోదబాయి, చిత్తూరు డిఎఫ్ఒ భరణి సూచించారు. శనివారం రామకుప్పం మండలం ననియాల ఎలిఫెంట్ క్యాంప్ శిబిరంలో ఎపి రాష్ట్రంలో ఎంపికై కర్ణాటకలోని దుబారి ఎలిఫెంట్ క్యాంప్‌లో శిక్షణ పొందనున్న 24మంది ట్రాకర్లకు శిక్షణ తరగతులు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారికి కుంకీ ఆపరేషన్, ఏనుగుల జాడ గుర్తింపు, ఏనుగుల దారి మళ్లింపు తదితర వాటిపై శిక్షణ కల్పి ంచారు.కర్ణాటకలో ఇచ్చే శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలమనేరు సబ్ డిఎఫ్ఒ వేణుగోపాల్, కుప్పం రేంజర్ జయశంకర్, సిబ్బంది, ట్రాకర్లు పాల్గొన్నారు.

## విమానాశ్రయంలో ఆక్టోపస్ మాక్ డ్రిల్




రేణిగుంట, నవంబరు 9 ప్రభాతవార్త

తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు రేణిగుంట(తిరుపతి) అంతర్జాతీయ విమానాశ్రయంలో శనివారం ఆక్టోపస్ పోలీసు దళాలు మాక్‌ఆపరేషన్(డ్రిల్) నిర్వహించారు. మాక్ డ్రిల్ శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం వరకు జరిగింది. విపత్కర పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆక్టోపస్, పోలీసు, సీఐఎస్ఎఫ్, ఫైర్ సర్వీసు దళాలు ఎలాంటి జాగ్రత్తలు చేపట్టాలో కళ్ళకు కట్టినట్లు నిర్వహించారు. ఉగ్ర మూకల దాడులు జరిగినప్పుడు, అనుమానాస్పద వ్యక్తులు తారసపడినప్పుడు, ఏమి చేయాలో దాడులు జరిగితే క్షతగాత్రులు రక్షించడమే కాకుండా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలగకుండా నివారించే విధానాలను వివరించారు. మాక్ డ్రిల్ నిజంగానే జరిగిందా అనే అనుభూతిని కలిగించింది. కార్యక్రమంలో రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు, ఆక్టోపస్ డీఎస్పీ కృష్ణ, ఆక్టోపస్ సీఐ, రేణిగుంట రూల్స్ సీఐ, పోలీసు, ఆక్టోపస్, సీఐఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదవారికి ఇల్లు కల్పించాలనేది సిఎం లక్ష్యం

## మంత్రి కొలుసు పార్థసారథి




తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 9, ప్రభాతవార్త

డిసెంబర్ 2024 నాటికి రాష్ట్రంలో లక్ష ఇల్లు పూర్తిచేసి లబ్ధిదారులకు ఇంటి తాళం చెవులు అప్పచెప్పే బృహత్తర కార్యక్రమం ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా చేపట్టనున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఆంధ్ర రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు ఉమ్మడి చిత్తూరు తిరుపతి జిల్లాలలో హౌసింగ్ శాఖపై సమీక్ష నిర్వహించారు. అనంతరం పాత్రికేయుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ పిఎంఏవై 1 పథకంలో భాగంగా ఈ రెండు జిల్లాలకు మంజూరు అయిన గృహాలు సుమారుగా 50 శాతం పూర్తి అయ్యాయని, కొన్ని చోట్ల 70 శాతం మేర పూర్తి అయిందని తెలిపారు. కొన్ని చోట్ల ఇసుక కొరత, వర్షం కారణంగా ఆలస్యం కావడంతో సకాలంలో గృహ నిర్మాణ పనులు పూర్తి స్థాయిలో జరగలేదని తెలిపారు. సదరు అంశంపై ఉమ్మడి చిత్తూరు జిల్లాలలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై జాయింట్ కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్ష జరిపామని అన్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ హౌసింగ్ నిర్మాణాలకు లే ఔట్స్ కు ఇసుకను ప్రాధాన్యతగా ఇవ్వాలని అధికారులను ఆదేశించామన్నారు. గృహ నిర్మాణానికి సంబంధించిన ఇసుక అవసరాల కొరకు అందుబాటులోని ఇసుకను ట్రాన్స్పోర్ట్ చేసుకోమని సూచించామని, సదరు రవాణా చార్జీలను గృహ నిర్మాణశాఖ భరించెల ఆదేశించామని తెలిపారు. అదే విధంగా స్థానిక ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గంలో గృహ నిర్మాణాలలో కొన్ని సమస్యలను, అవకతవకలు ఉన్నాయని తెలియపరిచారని, వాటిని కూడా త్వరలో అన్నిటికి పరిష్కారం చూపుతామన్నారు. గృహ నిర్మాణాలలో లోపాలను ఉన్నతాధికారులకు పంపాలని ఆదేశించామని తెలిపారు. అదేవిధంగా కుప్పంలో ఇల్లు నిర్మాణం జరిగాయి కానీ, దానికి కావలసిన విద్యుత్ సౌకర్యమును రెస్కో, ఏపీఎస్పీడిసిఎల్ వారు సమన్వయంతో ఏర్పాటు చేయవలసి ఉందని అన్నారు. అక్కడ నిర్మాణం జరిగిన ఇళ్ళకు విద్యుత్ కొరత లేకుండా కొత్త సబ్ స్టేషన్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించామన్నారు. అదేవిధంగా లే ఔట్ లలో మౌళికవసతుల ఏర్పాటు గురించి శాసన సభ్యులకు వారి నియోజకవర్గంలో వారికి మంజూరు అయిన నరేగా నిధుల్లో నుండి కొంత నిధులను కాలనీలలో మౌలిక వసతులకొరకు ఉపయోగించాలని ఎమ్మెల్యే లను కోరామని తెలిపారు. కేంద్రం నిధులు జలజీవన్ మిషన్, అమృత్, నరేగా నిధుల నుండి కాలనీ లలో మౌలిక సదుపాయాలు నిబంధనల మేరకు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించామని తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి కూడా హౌసింగ్ పై ఎక్కువ శ్రద్ధ కనబరుస్తున్నారని ముఖ్యంగా ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి అవకతవకలకు అవకాశం లేకుండా క్వాలిటీ పరంగా రాజీ లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కలెక్టర్ల సమావేశంలో ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. పేద ప్రజలకు ఈ ప్రభుత్వం మంచి నాణ్యమైన ఇళ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. ఇంటి నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉంటే హౌసింగ్ శాఖ వారు పరిష్కారం చేస్తారన్నారు. అదేవిధంగా వినియోగదారుడు ఇళ్ల నిర్మాణం చేపట్టి హౌసింగ్ వారికి బిల్లులు సమర్పించిన వారం లోపల వాటి ఖాతాలో డబ్బులు జమ అవుతాయన్నారు. మార్చి 2025 నుండి పిఎంఏవై 2.0 కార్యక్రమం ప్రారంభం కానుందని తద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి ఇళ్లను మంజూరు చేసి ప్రతి పేద వారికి ఇళ్లను అందిస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో హౌసింగ్ లో జరిగిన అవకతవకలపై విచారణ జరుగుతోందని అన్నారు. జుగుప్సాకరంగా పోస్టులు పెట్టే వారిని వదిలిపెట్టేది లేదని, మహిళలు, చిన్నారులపై ఇష్టానుసారం పోస్టులు పెడితే కఠినంగా శిక్షిస్తామని అన్నారు. నాలుగు నెలల్లో ప్రజారంజకమైన పాలనను అందించామని, ప్రభుత్వాన్ని విమర్శించలేక కొందరు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ సమీక్షలో జెసి శుభం బన్సల్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, వెంకటగిరి ఎమ్మెల్యే కొరగొండ్ల రామకృష్ణ, పూతల పట్టు ఎమ్మెల్యే మురళి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చీఫ్ ఇంజనీర్ జీవి ప్రసాద్, ఎస్ఈ నాగభూషణం సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా, చిత్తూరు ఉమ్మడి జిల్లా ఆర్డీఓ లు, తాహశిల్దార్లు, హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన స్కంధ షష్టి ఉత్సవాలు



నగరి, నవంబరు 9 ప్రభాతవార్త:

పట్టణ పరిధి కరకంఠేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న స్కంధషష్టి ఉత్సవాలు శనివారం ముగింపుకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా శనివారం వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వాము లకు ప్రత్యేక అలంకారం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. ఉత్సవాలకు ఉభయ దారులుగా వ్యవహరించిన వారికి ఉత్సవ నిర్వాహకులు ఆలయ మర్యాదలు చేసి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిలబడిన లారీని ఢీకొన్న కారు

### ఒకరు మృతి: ఇద్దరి పరిస్థితి విషమం





**లారీని ఢీకొన్న కారు నుజ్జునుజ్జు అయిన దృశ్యం, మృతి చెందిన వీరాంజనేయులు**

శ్రీకాళహస్తిరూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామం సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నిలబడిన లారీని గుద్దుకొని కారు నడుపుతున్న యజమాని అక్కడికక్కడే మృతి చెందగా కారులో ఉన్న ఇద్దరు గాయపడినట్లు సిఐ రవినాయక్ వివరించారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నాయుడుపేట-తిరుపతి రహదారిని వదలిపెట్టారు. ఈ నేపథ్యంలో ఊరందూరు గ్రామానికి సమీపంలో శనివారం తెల్లవారు జామున తిరుపతి వైపు వెళ్ళు ఓ లారీని పార్కింగ్ చేసి ఉండగా బాపట్ల జిల్లా బల్లి కురువ మండలం వైదినా గ్రామానికి చెందిన ముత్యాల వీరాంజనేయులు(50) తమ స్నేహితులతో కలసి బెంగుళూరుకు బయలు దేరారు. వీరు క్రషర్ వ్యాపారం చేస్తున్నారు.దానికి సంబంధించిన వస్తువుల్ని కొనుగోలు చేయుటకు తమ స్నేహితులు సంతమాగులూరుకుచెందిన గంధం కృష్ణమూర్తి(53), గంగారావు(53)లతో కలసి తాను స్వయంగా డ్రైవ్ చేసుకకుంటూ వెళుతుండగా ఊరందూరు గ్రామానికి సమీపంలో బైపాస్ రోడ్డుపై పార్కింగ్ చేసిన లారీని వెనుక నుంచి ఢీకొట్టారు.ఈ ప్రమాదంలో కారు యజమాని వీరాంజనేయులు అక్కడి కక్కడే మృతి చెందగా స్నేహితులు గాయాలకు గురి కాగా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ పరార్ అయ్యాడని సిఐ రవి నాయక్ వివరించారు. సంఘటన జరిగిన వెంటనే ప్రమాదస్థలాన్ని డిఐయస్‌పి నరసింహామూర్తి,ఎస్ఐ నరసింహారావులు పరిశీలించారు.

## చిరుతదాడిలో మరో పాడి ఆవు మృతి

### -ఆందోళనలో రైతులు

చౌడేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త

చిరుత దాడిలో మరో పాడి ఆవు మృతి చెందింది. చిరుత వరస దాడులతో పాడి రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పెద్దకొండామర్రి పంచాయతీ నాగిరెడ్డిపల్లికి చెందిన వెంకట్రమణారెడ్డికి పాడావులున్నాయి. ఈక్రమలో గ్రామానికి సమీపంలోని కందూరుబీట్ గొంగివానిగుంత వద్దకు ఆవుల మందను మేతకోసం తరలించాడు. సాయంత్రం పశువులన్నీ ఇళ్ళకు చేరుకోగా ఒక పాడిఆవు రాలేదు. దీంతో చుట్టు పక్కల వెతికినా ప్రయోజనం లేకపోయిందని రైతు తెలిపాడు. కాగా శనివారం అడవిలోనే చిరుత దాడిలో పాడిఆవు మృతి చెంది వుండటాన్ని పశువుల కాపరులు గుర్తించి రైతుకు తెలిపారు. లబోదిబోమంటూ అడవిలోకి వెళ్ళి విషయాన్ని ఫారెస్టు అధికారులకు తెలిపాడు. దీంతో అధికారులు ఇంద్రాణి, ప్రభాకర్‌లు సంఘటనా స్థలాన్ని చేరుకొని ఆవుకు పోస్టుమార్టం నిర్వహించారు. చిరుత సంచారం వున్నందున రైతులు అప్రమత్తంగా వుండాలన్నారు.

# గురుకులాల్లో వాచ్‌మెన్లుగా టీచర్లు!

### - ఉన్నత చదువులు చదివి వాచ్‌మెన్ డ్యూటీలా

### - ఆందోళన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు

నాయుడుపేట, నవంబర్ 9 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సాంఘీకసంక్షేమ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ప్రస్తుతం పలు ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదు. విద్యార్థినీ విద్యార్థులకు విద్యాబోధనలు నేర్పుతూ వారి భవిష్యత్‌ను చక్కగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు వారి అభ్యున్నతికి నిరంతరం కష్టపడుతుంటారు. అయితే వారికి సరయిన వసతులు కల్పించకపోవడంతో పాటు అరకొరగా ఇస్తున్న జీతభత్యాలతో కష్టనష్టాలు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గురుకులాల్లో పనిచేస్తున్న వీరికి నైట్ డ్యూటీలు అప్పగించడం ఎంతవరకు న్యాయమని రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వాపోతున్నారు. గురుకులాల్లో ఉదయం 7 నుంచి రాత్రి 10 గంటల వరకు పిల్లలతోనే ఉంటున్నా, రాత్రంతా గురుకులాల్లో పిల్లలతోనే పడుకొని వారికి ఏమి జరిగినా పూర్తి బాధ్యత ఉపాధ్యాయులదే అన్నట్లుగా గుంటూరు నుంచి ఉత్తర్వులు అందడం పట్ల పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 185 గురుకుల పాఠశాలల్లో సుమారు ఆరువేల మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరిలో రెండువేల మంది పురుషులు కాగా, నాలుగువేల మంది వరకు ఉపాధ్యాయినులు విద్యాబోధన చేస్తున్నారు. ఎంఎస్సీ, ఎంఏ, ఎంఇడి, పిహెచ్‌డిలు చేసి విద్యాబోధన చేస్తున్న వీరు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గురుకులం నుంచి ఇచ్చిన ఓ సర్క్యులర్ ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇచ్చిన సర్క్యులర్‌లో నాన్ టీచింగ్ స్టాఫ్‌కు నైట్ డ్యూటీలు వేయాలని గురుకులాల ముఖ్య కార్యదర్శి జిఓ జారీ చేసిన అదే కార్యాలయంలో అకడమిక్ మానిటరింగ్ సెక్షన్‌లో తిష్ట వేసిన ఇద్దరు వ్యక్తులు కావాలనే టీచర్లను ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశంతో రాత్రి మొత్తం పిల్లలకు వాచ్‌మెన్లు మాదిరిగా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కాపలా ఉండాలని వేధిస్తున్నట్లు వాపోతున్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయినులు పాలు తాగే పిల్లలు, ఇంట్లో పెద్దలను వదిలేసి రాత్రి 10.30 గంటల సమయంలో నైట్ డ్యూటీకి రావాలంటే ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కోక తప్పదు. అలాగే వీరి ప్రయాణ సమయాల్లో వీరిపై పలు ఆకృత్యాలు జరిగే అవకాశం కూడా లేకపోలేదు. అదే వయస్సు మీరిన ఉపాధ్యాయులు కూడా షుగర్, బిపి వంటివి ఉన్న వారు గురుకులాల్లో పూర్తిగా నైట్ డ్యూటీ చేయాలంటే వయస్సు సహకరించక మరిన్ని రోగాలు కొనితెచ్చుకునే అవకాశం ఉంది. పోనీ రాత్రంతా డ్యూటీ చేస్తే ఉదయాన్నే విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన బాధ్యత కూడా వీరిపైనే ఉంది తప్ప నైట్ డ్యూటీ చేసిన వారికి మరుసటి రోజు మినహాయింపు లేదన్నది వీరి వాదనగా ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు తెలియకుండా





మిడిమిడి జ్ఞానంతో గురుకులం సెక్రటేరియట్‌లో పనిచేసే ఇద్దరి దుర్మార్గపు చర్యల వల్ల ప్రభుత్వానికి సైతం చెడ్డపేరు వచ్చే అవకాశం లేకపోలేదని కొందరు విద్యావేత్తలు సైతం అభిప్రాయపడుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం పునరాలోచించి ఆంధ్రప్రదేశ్ గురుకులాల్లో పనిచేసే టీచింగ్ స్టాఫ్‌కు నైట్ వాచ్‌మెన్ల డ్యూటీల నుంచి మినహాయించాలని కోరుతున్నారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా శ్రీధర్‌బాబు, సురేంద్రబాబులు

**చిత్తూరు, నవంబర్ 9 ప్రభాతవార్త:**

రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు చిత్తూరు జిల్లా నుండి ఉపాధ్యాయులు కె.శ్రీధర్‌బాబు, బి.సురేంద్రకుమార్‌లు ఎంపికయ్యారు. గంగవరం మండలం మేలుమయి జడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రేడ్-2 హెడ్మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కె.శ్రీధర్‌బాబుకు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది. అలాగే ఐరాల మండలం కాణిపాకం జడ్పీ ఉన్నత పాఠశాలలో బయాలజీ స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బి.సురేంద్రబాబు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోనున్నారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన కె.శ్రీధర్‌బాబు, బి.సరేంద్రమార్‌లను రాష్ట్ర యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి రమణ, రాష్ట్ర ఎస్టీయు అసోసియేట్ అధ్యక్షులు గంటామోహన్‌లు అభినందించారు.

## ప్లాస్టిక్ కప్పులలో వడ్డించే మసాలా పూరీ, గోబీ మంచిదేనా..

**పాకాల, నవంబర్ 9, ప్రభాతవార్త**



పాకాల మండల పరిధిలో పానీపూరి షాపులలో ప్లాస్టిక్ కప్పులలో మసాలా పూరి, పానీపూరి, గోబీలా అనిపించే మైదా కలర్ ఉండలతో కూడిన గోబీ ప్లాస్టిక్ కప్పులలో వేసి ప్రజలకి ఇస్తూ ప్లాస్టిక్ స్పూన్లతో తినటం మంచిది కాదు, అలాగే ప్లాస్టిక్ వాడకం వలన క్యాన్సర్ వస్తుందని పాకాల ప్రభుత్వ వైద్య నిపుణులు సూచించారు. కరోనా మహమ్మారి పోయి రెండు సంవత్సరాలు గడిచినా ఇంకా డిస్పోజబుల్ కప్పులు డిస్పోజబుల్, స్పూన్లు వాడకం నిషేధించి ఆ స్థానం లో స్టీల్ ప్లేట్లు స్టీల్ స్పూన్లు వాడమని వారు సూచిస్తున్నారు. ఇక పోతే కాలీఫ్లవర్ వాడాల్సిన స్థానంలో క్యాబేజీని చిన్న ముక్కలుగా కోసి అందులో మైదా, కలర్ యాడ్ చేసి నూనెలో వేయించి ప్రజలకు గోబీ అని ఇస్తున్నారు. అది మంచిది కాదు. అది తెలియక తిన్న చిన్న పిల్లలు, పెద్దవారు ఎసిడిటి, మలబ ద్ధకం, క్యాన్సర్ లాంటి దీర్ఘకాలిక సమస్యలు ఎదుర్కోవాలని వీటి వాడకం తగ్గించాలి అంటున్నారు. ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించి ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ స్పూన్లు కృత్రిమంగా తయారు చేసే మైదాతో కూడిన గోబీ నియంత్రించి ప్రజల ఆరోగ్యం కాపాడాల్సిన బాధ్యత ఫుడ్ సేఫ్టీ అధికారులు తీసుకోవాలి.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన శ్రీదేవి

**చిత్తూరురూరల్, నవంబరు 9 ప్రభాతవార్త:**



చిత్తూరు పట్టణం, కృష్ణవేణి జూనియర్ కళాశాల నందు జూనియర్ లెక్చరర్(హిందీ)గా విధులు నిర్వహిస్తున్న డా.డి.శ్రీదేవి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈనెల 11వ తేది సోమవారం విజయవాడలో ఈ అవార్డును అందుకోనున్నారు. కాగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన శ్రీదేవికి కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు సహచర లెక్చరర్లు అభినందనలు తెలిపారు.

## దుకాణాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలి

**రామకుప్పం, నవంబర్ 9 ప్రభాతవార్త**



రామకుప్పం పట్టణంలోని వ్యాపారులు, చిల్లర దుకాణ దారులు తప్పకుండా తమ దుకాణాల ఎదుట సిసి కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలని ఎస్సై వెంకటమోహన్ సూచించారు. శనివారం రామకుప్పం పోలీస్ స్టేషన్‌లో వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారం పసిగట్టడంతో పాటు చోరీలు జరిగితే సిసి కెమెరాల ద్వారా నిందితులను త్వరగా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. అలాగే దుకాణాల ఎదుట రోడ్డుకు అడ్డంగా వాహనాలు నిలపకుండా చూసుకుని ట్రాఫిక్ సమస్య నియంత్రణకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## విస్తృతంగా తెదేపా సభ్యత్వ నమోదు

**రామకుప్పం, నవంబర్ 9 ప్రభాతవార్త**

సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో రామకుప్పం మండలంలో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం విస్తృతంగా చేపడుతున్నారు. శనివారం రామకుప్పం మేజర్ పంచాయతీ 72వ బూత్ పరిధిలో మాజీ ఎంపిపి ఆంజనేయరెడ్డి, నేతలు పద్మనాభరెడ్డి, మంజునాథ్, సుబ్రమణ్యం తదితరులు సభ్యత్వ నమోదు నిర్వహించారు. అలాగే కెంపసము ద్రం 57వ బూత్‌లో క్లస్టర్ ఇన్‌చార్జ్ మహ్మద్ రఫీ, యూనిట్ ఇన్‌చార్జ్ వె ంకటరమణ, ఐటిడిపి అధ్యక్షుడు సురేష్, నేతలు మునిరత్నం, వెంకటరమణ, శంకరప్ప, సిద్ధప్ప, సుబ్రమణ్యంలు సభ్యత్వాల నమోదు కొనసాగించారు.

## ఉచిత కంటి ఆపరేషన్లకు 21మంది ఎంపిక

**కుప్పంరూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త**

కుప్పం లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో పిఇఎస్ ఆస్పత్రి వారిచే నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది. సుమారు వందమంది శిబిరంకు హాజరు కాగా వైద్యులు పరీక్షించి 21మందిని ఉచిత కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సలహాదారు డా॥ మహేష్, డైరెక్టర్ పిజి సెల్వం, సభ్యులు చరణ్, శివప్రసాద్, డా॥ కృష్ణమూర్తి, ఏకాంబరం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక కుటుంబానికి అండగా ఉంటాం

**- ఎపిఎస్ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం**
**- ప్రభుత్వం తరఫున యాభైవేల చెక్కు అందజేత !!**

**కుప్పం, నవంబర్ 9 ప్రభాతవార్త**



శాంతిపురం మండలం శెట్టిగానికురుబూరుకు చెందిన మైనర్ బాలిక కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ఎపిఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. కుప్పం స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రభుత్వం తరఫున యాభైవేల రూపాయల చెక్కును అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మైనర్ బాలిక సంరక్షణకు ప్రభుత్వం ఇదివరకే చర్యలు చేపట్టిందన్నారు. బాలికకు ప్రభుత్వం తరఫున రక్షణ కల్పించడంతో పాటు కుటుంబానికి నివాసవసతి కల్పించడం జరుగుతుందన్నారు. సిఎం పిఎ మనోహర్, జాతీయ రజక సంఘాల సమాఖ్య ఛైర్మన్ షణ్ముగం, జిల్లా రజక సాధికార సమితి కన్వీనర్ దయాకర్, ఐటిడిపి అధ్యక్షుడు నరేష్, మహిళా నేతలు రాణి తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం వాయిదా

**కుప్పంరూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త**

ఈనెల 12వతేదీ జరగాల్సిన కుప్పం మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపిడిఓ సాయిలహరి తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు ఈనెల 11నుంచి జరుగనుండడంతో మండల సమావేశం వాయిదా వేసినట్లు చెప్పారు. తదుపరి సమావేశం తేదీ తెలియజేస్తామన్నారు.

## క్రీడల్లో ప్రతిభ చూపితే ఉజ్వల భవిష్యత్తు

**పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్**

**యాదమరి, నవంబర్ 9 ప్రభాతవార్త**



రాష్ట్ర, జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపికైనా వారికి ఉజ్వల భవిష్యత్తు వుంటుందని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ పేర్కొన్నారు. యాదమరి జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ రాష్ట్ర స్థాయి 68వ స్కూల్ గేమ్స్ రెజ్లింగ్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. యాదమరి జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలు నిర్వహించడం తనకు ఆనందంగా వుందన్నారు. శనివారం నుండి 11వ తేదీ వరకు జరగే రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 రెజ్లింగ్ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని విజయం దక్కించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పోటీలో ఉమ్మడి 13 జిల్లాలకు సంబంధించి 130 మంది బాలురు, 130 మంది బాలికలు పాల్గొనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈఓ చంద్రశేఖర్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బాలాజీ, వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్, తహసీల్దార్ పార్థసారథి, ఎంపిడిఓ వేణు, ఎంఇఓ రుక్మిణమ్మ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొర్తాట్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీనాయకులుహేమగిరి,పాఠశాల హెడ్మాస్టర్ గిరిరాజా, ఆర్గనైజింగ్ సెక్రటరీలు రవి, హరి పాల్గొన్నారు.

## నర్సింగ్ అభ్యర్థులకు జర్మనీలో ఉద్యోగాలు

**చిత్తూరు, నవంబర్ 9 ప్రభాతవార్త:**

జనరల్ నర్సింగ్ మిడ్వైఫరి(జిఎన్ఎం), బిఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన నిరుద్యోగ యువతకు జర్మనీ దేశంలో ఉద్యోగాలు కల్పించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి గుణశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. జిఎన్ఎం, బిఎస్సీ నర్సింగ్ కోర్సులు పూర్తి చేసి 35 సంవత్సరాలలోపు వుండి బిఎస్సీ నర్సింగ్ అభ్యర్థులు 2 సంవత్సరాల అనుభవం, జిఎన్ఎం అభ్యర్థులు 3 సంవత్సరాల అనుభవం వున్న వారికి గుంటూరులో ఆరు నెలల పాటు జర్మన్ భాషపై శిక్షణ ఇచ్చి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. జర్మన్ భాషలో ఎ1, ఎ2, బి1, బి2 స్థాయిల్లో శిక్షణ వుంటుందని, శిక్షణ సమయంలో అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లను సంస్థకు సమర్పించాల్సి వుంటుందన్నారు.

## అసెంబ్లీకి వెళ్లకుండా మాట్లాడుతానంటే ఎలా!

**- జగన్ తీరుపై తెలుగుదేశం అధికార ప్రతినిధి వెంకటేష్ ధ్వజం**

**చిత్తూరు, నవంబర్ 9 ప్రభాతవార్త:**



ప్రజా సమస్యలపై చర్చించడానికి అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుండా అసెంబ్లీ వెలుపల మీడియా సమావేశాలు నిర్వహించడం ఎంతవరకు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌పై రాష్ట్ర తెలుగుదేశం అధికార ప్రతినిధి వెంకటి సురేంద్రకుమార్ ధ్వజమెత్తారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలను ప్రశ్నించే 101 మంది వైకాపా సోషల్ మీడియా వారిపై అక్రమ కేసులు పెట్టే వారిని వదలి పెట్టను అని ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ బెదిరించడం పద్ధతి కాదన్నారు. ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే అసెంబ్లీకి వెళ్తాను అని చెప్పడం సభ్యత కాదని అసెంబ్లీకి వెళ్ళని వైకాపా ఎమ్మెల్యేలు రాజీనామాలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ఓటర్ల జాబితాను సరిచూసుకోండి : తహశీల్దార్

**చౌడేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త**



ఓటర్ల జాబితాలో సవరణలుంటే సరిచూసుకోవాలని తహశీల్దార్ హనుమంతునాయక్ అన్నారు. శనివారం నిర్వహిస్తున్న ప్రత్యేక నమోదు కేంద్రాలను ఆయన పర్యవేక్షించారు. మండల వ్యాప్తంగా వున్న పోలింగ్ కేంద్రాల్లో ఈనెల 10వర కు కేంద్రాలేర్పాటు చేశామన్నారు. నూతన నమోదు, చిరునామా, పేర్లు మార్పు వంటి ప్రక్రియలను సరిచూసుకోవచ్చునన్నారు. విజయకుమార్‌రెడ్డి, ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని విఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మృత్యుంజయేశ్వరస్వామి సేవలో బనవాసివాసు

**చౌడేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త**



స్థానిక మృత్యుంజయేశ్వరస్వామిని వాసవీ అన్నపూర్ణ నిత్యాన్నదాన సత్రాల రాష్ట్ర అధ్యక్షుడు బనవాసి వాసు దర్శించుకొన్నారు. వారిని మేలతాళాలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనభాగ్యం కల్పించారు. ఆలయ ప్రధానార్చకుడు రాజశేఖర్‌దీక్షితులచే వేదాశీర్వాదం, స్వామివారి పవిత్ర తీర్థ ప్రసాదాలందిం చారు. సత్రాల రాష్ట్ర కార్యదర్శి ఇల్లూరి లక్ష్మయ్య, స్థానికులు నూజిల్ల నాగరాజ, చెన్నరాజశెట్టి, మునిరాజశెట్టి, రంగబాబు, ప్రభాకర్‌శెట్టి, పాల్గొన్నారు.

## గంగమ్మ సేవలో టిటిడి బోర్డు సభ్యుడు జంగా కృష్ణమూర్తి

**బోయకొండ(చౌడేపల్లి), నవంబర్ 9 ప్రభాతవార్త**



శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మను టిటిడి బోర్డు సభ్యుడు, గురజాల మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి దర్శించుకొన్నారు. ఆయనకు ఆలయ ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనభాగ్యం తర్వాత వేదాశీర్వాదం, పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు. పుంగనూరుమాజీఎమ్మెల్యే బగ్గిడి గోపాల్, పాల్గొన్నారు

## ఎట్టికెలకు ఇరికపెంట చెరువు తూము మరమ్మతులు

**సోమల, నవంబర్ 9, ప్రభాతవార్త**



రెండు నెలల క్రితం ఇరికిపెంట చెరువు తూము లీకేజీ ఏర్పడడంతో నీరు వృథాగా వంకలలోకి వెళుతుంది. దీంతో చెరువులో నీటిమట్టం తగ్గుముఖం పట్టింది. చెరువులో సంవృద్ధిగా నీరు ఉంటే దాదాపు 15 కిలోమీటర్ల పరిధిలో బావులు బోర్లులలో నీరు తగ్గకుండా సమృద్ధిగా ఉంటుంది. నీరు వృథాగా పోతుండడంతో పలుమార్లు రైతులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం కనిపించలేదు. ఇరికిపెంట సర్పంచ్ రెడ్డప్ప, సూరి రెడ్డి తమ అనుచరులతో కలిసి ట్రాక్టర్లతో మల్చింగ్ పేపర్, ఎండు గడ్డి, ఇసుక కలిపి తూమును మరమ్మతు చేసే పని లో సఫలీకృతులయ్యారు. చుక్క నీరు కూడా బయటికి వెళ్లకుండా చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మానవత్వం చాటుకున్న మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు

**- అనాథ మహిళకు సిబ్బందిచే ఆరోగ్య చర్యలు !!**

**కుప్పం, నవంబర్ 9 ప్రభాతవార్త**



కుప్పం మున్సిపల్ కమీషనర్ ఉయ్యాల శ్రీనివాసరావు మరోమారు మానవత్వం ను చాటుకున్నారు. ఓ అనాథ మహిళ కాలికి తీవ్రగాయంతో నడిచేందుకు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని ఆమెకు ఆరోగ్య చర్యలు చేపట్టేలా మున్సిపల్ సిబ్బందిని పంపి ప్రజల చేత శభాష్ అన్పించుకున్నారు. కుప్పం పట్టణంలో గత కొన్నేళ్లుగా ఓ అనాథ మానసిక వైకల్యంగల మహిళ ఉంటోంది. గత కొన్ని రోజులుగా ఆమె కాలిపాదం భాగంలో తీవ్రంగా గాయమైంది. ఈ నేపథ్యంలో ఆమె నడిచేందుకు సైతం తీవ్ర ఇబ్బంది పడుతూ ఉండేది. ఈ స్థితిలోనే పట్టణంలో ఆమె బిక్షాటన చేస్తుండేది. ఈ సమాచారం తెలుసుకున్న కుప్పం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు వెంటనే స్పందించారు. రెండో శనివారం సెలవు రోజైనా ఆ మహిళకు సాయం అందించాలని భావించారు. వెంటనే మున్సిపల్ శానిటరీ మేస్త్రి గోవిందరాజులు, పారిశుధ్య కార్మికుడు అబ్రహాంలను ఆమె ఉంటున్న చోటికి పంపించారు. వారు ఆమె కాలికి ప్రాథమిక ఆరోగ్య చికిత్స చేశారు. కాలికి కట్టుకట్టారు. కమీషనర్ చూపిన చొరవను స్థానికులు అభినందించారు.

## చుడ ఛైర్మన్‌గా కఠారి హేమలత

**చిత్తూరు, నవంబర్ 9 ప్రభాతవార్త:**



చిత్తూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(చుడ) ఛైర్మన్‌గా మాజీ మేయర్ కఠారి హేమలత నియమితులయ్యారు. సిఎం నారా చంద్రబాబునాయుడు శనివారం విడుదల చేసిన కార్పొరేషన్ పదవుల జాబితాలో చుడ ఛైర్మన్‌గా కఠారి హేమలతను ఎంపిక చేశారు. చుడ ఛైర్మన్‌గా నియమితులైన కఠారి హేమలత అనుచరులు, అభిమానులు శనివారం సాయంత్రం చిత్తూరు నగరంలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా చుడా ఛైర్మన్ కఠారి హేమలత మాట్లాడుతూ తన దివంగత మామ, అత్త కఠారి మోహన్, మాజీ మేయర్ కఠారి అనురాధలపై వున్న నమ్మకంగా సిఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లు తనను చుడా ఛైర్మన్‌గా నియమించారని, వారి నమ్మకంను వమ్ము చేయకుండా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. దివంగత మేయర్ కఠారి అనురాధ, కఠారి మోహన్‌ల కుటుంబానికి తెలుగుదేశం పార్టీలో ప్రత్యేక స్థానం వుంది. 2014 ఎన్నికల్లో విజయం సాధించి రాష్ట్రంలో అధికారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ చిత్తూరు మేయర్‌గా కఠారి అనురాధను ఎంపిక చేసింది. మేయర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్‌లు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోనే హత్య గావించబడ్డారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన దివంగత మేయర్ కఠారి అనురాధ, దివంగత తెలుగుదేశం నాయకులు కఠారి మోహన్ కుటుంబానికి ప్రాధాన్యత ఇవ్వాలని అప్పట్లోనే తెలుగుదేశం అధిష్టానం నిర్ణయించింది. ఆపై మేయర్ స్థానంలో కఠారి హేమలతకు పార్టీ అధిష్టానం అవకాశం కల్పించింది. 2024 ఎన్నికల్లో సైతం చిత్తూరు నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి కఠారి హేమలత రంగం సిద్ధం చేసుకున్నారు. అయితే వ్యూహాత్మకంగా గెలుపు సాధించడానికి తెలుగుదేశం అధిష్టానం ఇక్కడి నుండి ప్రస్తుత ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడును ఎన్నికల బరిలో నిలిపింది. ఎమ్మెల్యే గురజల జగన్మోహన్‌నాయుడు విజయం కోసం పార్టీలోని అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ మరోసారి అధికారంలోకి రావడంతో ఈ సారి మాజీ మేయర్ కఠారి హేమలతకు నామినేటెడ్ పోస్టు గ్యారంటీ అని అందరు భావించారు. మొదటి విడత విడుదల చేసిన జాబితాలో కఠారి హేమలత పేరు లేకపోవడంతో రెండవ విడత జాబితాలో తప్పక వుంటుందని అందరు అనుకున్నారు. ఈ మేరకు శనివారం సిఎం నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన నామినేటెడ్ పదవుల జాబితాలో చుడా ఛైర్మన్‌గా కఠారి హేమలతను నియమించడంతో ఆమె మద్దతుదారులు, అభిమానులు చిత్తూరులో శనివారం సంబరాలు చేసుకున్నారు.

### కఠారి అభిమానుల సంబరాలు

చుడా ఛైర్మన్‌గా కఠారి హేమలత నియమితులు కావడంతో శనివారం చిత్తూరు నగర పరిధిలో దివంగత మేయర్ కఠారి అనురాధ, తెలుగుదేశం నాయకుడు కఠారి మోహన్‌ల అభిమానులు, స్నేహితులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. చుడా ఛైర్మన్ కఠారి హేమలత కార్యాలయం వద్ద అభిమానులు, పార్టీ కార్యకర్తలు టపాకాయలు పేల్చి ఆనందంలో మునిగితేలారు. చుడా ఛైర్మన్‌గా నియమితులైన కఠారి హేమలత ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కెఎంసి కార్యాలయం నుండి కఠారి మోహన్, దివంగత మేయర్ కఠారి అనురాధ సమాధుల వరకు ఊరేగింపుగా వెళ్ళి నివాళులు అర్పించారు. అనంతరం చిత్తూరు గాంధీ సర్కిల్ నుండి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వరకు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య చుడా ఛైర్మన్‌గా నియమితులైన కఠారి హేమలత భారీ ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో వున్న దివంగత మేయర్ కఠారి అనురాధ, కఠారి మోహన్‌ల విగ్రహాలకు నివాళులు అర్పించారు.



## సిఎం చంద్రబాబుకు శివయ్య ప్రసాదాలు

**శ్రీకాళహస్తి, నవంబర్ 9 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ను శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో మాజీ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ రంగినేని చెంచ య్యనాయుడు మర్యా దపూర్వ కంగా కలసి శ్రీకాళహస్తీశ్వరుని తీర్థప్రసాదాలు అందిం చారు. ఈ సందర్భంగా సిఎం శ్రీకాళహస్తిలో రాజకీయ పరిస్థితులపై ఆరాతీశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితుల జోక్యం, గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలపై సిఎం చంద్రబాబునాయుడు చెంచయ్య నాయుడును అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.

## రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్‌గా సిఆర్ రాజన్

**చిత్తూరు, నవంబర్ 9 ప్రభాతవార్త:**



రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్‌గా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్ నియమితులయ్యారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం విడుదల చేసిన రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ ఛైర్మన్ల జాబితాలో రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్‌గా సిఆర్ రాజన్‌కు చోటు దక్కింది. తిరుపతి నియోజకవర్గానికి చెందిన సిఆర్ రాజన్ గత ఎన్నికలకు ముందు చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో బిసీలు అధికంగా వుండటంతో చిత్తూరు నుండి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలని భావించి తిరుపతి నుండి చిత్తూరుకు మకాం మార్చారు. చిత్తూరు అసెంబ్లీకి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేయడానికి ఎక్కువ మంది పోటీ పడుతున్నప్పటికీ చిత్తూరు అసెంబ్లీ స్థానం పరిధిలో కలసికట్టుగా ప్రచారం నిర్వహిద్దామని అభ్యర్థిత్వం ఎవరికి కేటాయించినా కలసికట్టుగా పని చేసి గెలిపించాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే చిత్తూరు నుండి పార్టీ అధిష్టానం అనూహ్యంగా రాజకీయాలతో ఏ మాత్రం పరిచయం లేని గుడిపాల మండలానికి చెందిన గురజాల జగన్మోహన్‌నాయుడును అభ్యర్థిగా ఖరారు చేసి ఎన్నికల బరిలో నిలిపింది. అప్పటి వరకు పార్టీ అభ్యర్థిత్వం కోసం పోటీ పడిన సిఆర్ రాజన్‌తో పాటు మిగిలిన నాయకులు పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు విజయానికి కృషి చేశారు. సిఆర్ రాజన్ బిసీ కావడంతో సిఎం నారా చంద్రబాబునాయుడు ఆయనను జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమించారు. రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పోస్టుల మొదటి జాబితాలోనే జిల్లా పార్టీ అధ్యక్షుడు సిఆర్ రాజన్ పేరు వుంటుందని అందరు భావించారు. అయితే ప్రస్తుతం విడుదల చేసిన రెండవ విడత నామినేటెడ్ పోస్టుల జాబితాలో జిల్లా పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్‌కు రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమించారు.

## ఆలయ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

**శ్రీకాళహస్తి,నవంబర్9 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తీశ్వరాలయంలో పని చేస్తూ గత ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్‌చే నిలిపివేయబడిన ఉద్యోగి రమేష్‌రాజు శనివారం కూల్‌డ్రింక్‌లో పురుగుల మందు కలుపుకొని తాగి ఆత్మహత్యాయత్నం పాల్పడ్డాడు. ఆతన్నివెంటనే కుటుంబ సభ్యులు శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. తనకు పోస్టింగ్ ఇవ్వమంటూ ప్రాధేయపడ్డానని కానీ కొందరు తమ వద్ద సొమ్ములు డిమాండ్ చేసారని ఆరోపిస్తూపోలీసులకు వాగ్మూలం ఇచ్చారు. అయితే ఆతనికి మెరుగైన వైద్య సదుపాయం కోసం నెహ్రూవీధిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అయితే ఆతని ఉద్యోగానికి సంబంధించి ప్రస్తుత ఇఓ ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని వివరించినట్లు సమాచారం.

## సీఆర్ రాజన్‌కు టీడీపీ నేతల సత్కారం

**తిరుచానూరు, నవంబర్ 9, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ వన్నెకుల క్షత్రియ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్‌గా నియమితులైన టీడీపీ చిత్తూరు పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు సీఆర్ రాజ న్‌ను శనివారం పలువురు టీడీపీ నేతలు ఘనంగా సత్కరించారు. టీడీపీ యువ నేత దామినేడు రమేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి సీఆర్ రాజన్ ను దుశ్శాలువా, గజమాల లతో సత్కరించారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సీఆర్ తేజేశ్వర్, కిషోర్ రెడ్డి, హరిరామ్ రెడ్డి, సాయి రాయల్, నూతన్, విషాక్, కలీమ్ పాల్గొన్నారు.

## మ్యూజికల్ రియాల్టీ షో

### సరిగమప సమయం మార్పు

**తిరుపతి,నవంబర్ 9ప్రభాతవార్త:**

విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు సింగింగ్ షో సరిగమప సీజన్ 16 ఎపిసోడ్ నేటి నుండి ప్రతి ఆదివారం రాత్రి 8.30గంటలకు ప్రసారమవుతుంది. దినెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ ప్రత్యేక ఎపిసోడ్స్ ప్రేక్షకులను అలరించేందుకు స్దిదమైందని ప్రతినిధి ప్రసాద్‌గుప్త తెలిపారు. ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ రియాలిటీ షో సరిగమప 16 ఇకనుండి ప్రతి ఆదివారం రాత్రి 8.30గంటల నుండి 10గంటల వరకు ప్రసారంకానుందన్నారు. సంగీత ప్రియులకు ఇదో కానుక అన్నారు.

## 6 ఎర్రచందనం దుంగలు స్వాధీనం - ఒకరి అరెస్టు

**తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 9, ప్రభాతవార్త**




రైల్వే కోడూరు పరిధిలోని ఎం.బావి వద్ద జాతీయ రహదారిలో కారులో తరలిస్తున్న 6 ఎర్రచందనం దుంగలతో పాటు కారును స్వాధీనం చేసుకుని, ఒకరిని టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి సూచనల మేరకు కడప సబ్ కంట్రోల్ కు చెందిన ఆర్ఐ చిరంజీవులుకు చెందిన ఆర్ఎస్ఐ పి. నరేష్, అటవీ శాఖకు చెందిన ఎఫ్ బీఓ నాగేశ్వర్ నాయక్ బృందాలు శనివారం ఉదయం తిరుపతి కడప జాతీయ రహదారిలో రెడ్డిపల్లి చెరువు సమీపంలో వాహనాలు తనిఖీలు చేపట్టారు. తనిఖీలను చూసి, ఒక కారులోని ఇద్దరు వ్యక్తులు దిగి పారిపోవడానికి ప్రయత్నించగా టాస్క్ ఫోర్సు పోలీసులు ఒకరిని పట్టుకోగలిగారు. అతనిని కడప జిల్లా ఒంటిమిట్టకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. కారులో దాచి ఉంచిన ఆరు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వ్యక్తిని, ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. ఎస్ఐ సీహెచ్ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బాలికల ప్లస్‌టు ఉన్నత పాఠశాలలో ప్రారంభమైన క్రీడలు

**రేణిగుంట, నవంబరు 9 ప్రభాతవార్త:**



రేణిగుంట బాలికల ప్లస్‌టు ఉన్నత పాఠశాలలో శనివారం అంతర్ జిల్లా ఘట్కా పోటీలు వైభవంగా ప్రారంభమయ్యాయి. 13 జిల్లాల నుంచి దాదాపు 150 మంది క్రీడాకారులు పోటీల్లో తలపడనున్నారు. వీరికి తర్ఫీదునిచ్చి 50 మంది కోచ్‌లు మేనేజర్లు వచ్చారు. వీరందరికి వసతి భోజనం సదుపాయాలు ఏర్పాటు చేసినట్టు అండర్-17 ఎసీజీఎఫ్ సెక్రటరీ బాబు, అండర్-19 ఎస్‌జీఎఫ్ కార్యదర్శి జయరామయ్యలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్ విష్ణువర్ధని, ఏజీ రేఖారాణి, ఎస్‌జీఎఫ్ ఉప కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా పరిశీలన

**విజయపురం, నవంబరు 9 ప్రభాతవార్త:**



మండలంలో ఓటర్ల జాబితా పారదర్శకంగా నిర్వహించాలని తహసీల్దార్ కిరణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, దరఖాస్తు ఫారాలు బీఎల్‌వో దగ్గర అందుబాటులో ఉంటుందని, ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటరు నమోదు కాని వారు తగిన ఆధారాలతో సమర్పిస్తే పరిశీలిస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలో అన్ని పంచాయతీ కేంద్రాల్లో బీఎల్‌వోలు, రెవెన్యూ సిబ్బంది ఓటర్ల జాబితాను పరిశీలించారు. కార్యక్రమంలో డీటీ అశోక్, మండల సర్వేయర్ శేఖర్, సీనియర్ అసిస్టెంట్ కోదండయ్య, ఏఎస్‌వో రూప, వీఆర్‌వోలు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి కంకర టిప్పర్లకు అపరాధం

**సత్యవేడు, నవంబరు 9 ప్రభాతవార్త:**

సత్యవేడు మండలం మదనంజేరి గ్రామ సమీపంలో క్వారీ నుంచి అక్రమంగా మట్టి తరలిపోతుందని వార్తా పేపర్‌లో 5వ తేదీ కథనం రావడంతో పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ మట్టి టిప్పర్లకు ఐదు గ్రావెల్ టిప్పర్లకు జిల్లా మైన్స్, మోటారు వెహికల్ శాఖ అధికారులు రూ.5 లక్షల 20 వేలు జరిమానా విధించి అందులో ఒక్కొక్క టిప్పర్‌కి రూ.1 లక్షా 4 వేలు అపరాధ రుసుం విధించినట్టు స్థానిక ఎస్ఐ రామస్వామి పేర్కొన్నారు. నవంబరు 4వ తేదీ ఎస్ఐ రామస్వామి ఆధ్వర్యంలో పోలీసు బృందం సత్యవేడు టు ఊత్తుకోట ప్రధాన రోడ్డు మార్గంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ నేపథ్యంలో 5 గ్రావెల్ టిప్పర్లను ఆపి రికార్డులను పరిశీలించారు. గ్రావెల్ తరలింపుకు సంబంధించిన రికార్డులు సక్రమంగా లేకపోవడాన్ని ఎస్ఐ గుర్తించారు. ఈ నేపథ్యంలో సీఐ మురళీనాయుడు సూచనల మేరకు 5 గ్రావెల్ టిప్పర్లను స్వాధీనం చేసుకున్నారు. వాహన యాజమానులు సీజ్ చేసిన వాహనాలకు మెయిన్స్, రోడ్డు రవాణా శాఖ, వాణిజ్య శాఖ వారికి అపరాధ రుసుం చెల్లించినట్టు ఆయన పేర్కొన్నారు.

